10 ANNIVERSARY Celebration
www.tmedia.net.in

మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 101
పేజీలు : 3

శనివారం
01.11.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టీ-మీడియా
సామాజికం... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in





## కేంద్రం నుంచి రావాల్సిన
# నిధులు వదులుకోం

### నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్య లు
### హనుమకొండ కలెక్టరేట్‌లో వరదలపై సీఎం రేవంత్ సమీక్ష



**టీ మీడియా , అక్టోబర్ 31 ,హనుమకొండ :**
ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదలబోము. తాత్కాలిక చర్యలపై కాకుండా శాశ్వత చర్యలపై అధికారులు దృష్టి సారించాలి. వరదల్లో చనిపోయిన వారి వివరాలు సేకరించాలి. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలి. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు, ఇళ్లు మునిగిన వారికి రూ.15 వేలు చొప్పున పరిహారం చెల్లించాలి. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ల కింద పరిగణించాలి . తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అధికారులకు తెలిపారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు ప్రభుత్వం వెనుకాడదని హెచ్చరించారు. ప్రభుత్వ విధానం మారిందని అధికారులు గుర్తించాలన్నారు.

భారీ వర్షాల వల్ల 16 జిల్లాల్లో జరిగిన నష్టంపై జిల్లాల వారిగా సమగ్రమైన నివేదికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. భారీ వర్షాలు, వరదల వల్ల 12 జిల్లాల్లో తీవ్రంగా నష్టం వాటిల్లిందని, పంట నష్టానికి పరిహారం చెల్లించాల్సి ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వారం రోజుల్లో సమగ్రమైన నివేదికలు అందించాలని స్పష్టం చేశారు.భారీ వర్షాల వల్ల నష్టపోయిన ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం తదితర ప్రాంతాల మీదుగా ముఖ్యమంత్రి గారు ఏరియల్ సర్వే చేశారు. అనంతరం హనుమకొండ చేరుకున్న ముఖ్యమంత్రి గారు జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులతో మాట్లాడారు. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు.అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ , ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి బాధిత కుటుంబాలను ఆదుకునే విషయంలో స్పష్టమైన సూచనలు ఇచ్చారు.వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం జరిగింది. నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 10 వేల రూపాయల చొప్పున పరిహారం అందించాలని అనుకుంటున్నాం. క్షేత్రస్థాయిల్లో పంట నష్టం వివరాలను నమోదు చేస్తూ నివేదికలివ్వాలి. వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వం ఇదివరకే ఉత్తర్వులు జారీ చేసింది. విధానపరమైన లోటుపాట్లు లేకుండా వెంటనే వివరాలను నమోదు చేయాలి. ఎన్ఆర్ఈజీఎస్‌లో భాగంగా పొలాల్లో ఇసుక మేట తొలగించాలి. దానికి అంచనాలు రూపొందించండి. వరదల వల్ల నష్టపోయిన వారికి ఎంత చేసినా వారి నష్టం పూడ్చలేనిది. ఇండ్లు నష్టపోయిన వారికి 15 వేల చొప్పున పరిహారం అందించాలి. అత్యంత నిరుపేదలు ఉంటే వారి అర్హత మేరకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి. వరదల వల్ల నిరాశ్రయులైన వారి జాబితాలను తయారు చేయండి. భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు అన్ని చోట్లా దాదాపుగా ఇదే రకంగా నష్టం వాటిల్లింది. క్షేత్రస్థాయిలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం, పశు నష్టంతో పాటు ఇండ్లు, రోడ్లు, కల్వర్టుల వంటి మౌలిక సదుపాయాలు దెబ్బతిన్న ప్రాంతాలకు సంబంధించి సమగ్రమైన నివేదికలు తయారు చేయాలి. ప్రజాప్రతినిధులు సైతం కిందిస్థాయిలో జరిగిన నష్టంపై కలెక్టర్లకు నివేదికలు సమర్పించాలి.నష్టం అంచనాలను తయారు చేయడంలో విపత్తు నిర్వహణ విభాగం ఒక ఫార్మేట్‌ను తయారు చేసి అన్ని జిల్లాల నుంచి నివేదికలు తెప్పించాలి. ఇలాంటి విపత్తు సమయాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే సహాయంతో పాటు కేంద్రం నుంచి కూడా నిధులను రాబట్టుకోవలసిన అవసరం ఉంది. ఇందులో ఏమాత్రం అలసత్వం వద్దు.ఇలాంటి సమయాల్లో కేవలం తాత్కాలిక పరిష్కారం వైపు కాకుండా శాశ్వత పరిష్కారాలకు కృషి చేయాలి. వరదల విషయంలో అడ్డంకులను తొలగించకపోవడం కూడా నష్టం ఎక్కువగా జరగడానికి ఆస్కారమించింది. నీటి వనరుల ఇన్‌ఫ్లోస్, అవుట్‌ఫ్లోస్ విషయాల్లో నీటి పారుదల శాఖ అంచనాలను పరిగణలోకి తీసుకోవాలి. లేదంటే వర్షాలొచ్చినప్పుడు మళ్లీ ఇదే సమస్యలు వస్తాయి. అలాంటివి రానివ్వకండి. శాఖల మధ్య సమన్వయం ఉండాలి. ముఖ్యంగా రోడ్లు భవనాలు, నీటి పారుదల, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర శాఖల మధ్యన సమన్వయం ఉండాలి. ఏ విభాగం తర్వాత ఏ విభాగం పనులు పూర్తి చేయాలన్న సమన్వయం ఉండాలి. నాలాలను కబ్జా చేసి అడ్డంకులు సృష్టించే వారి విషయంలో ఎవరినీ వదలొద్దు. కఠినంగా వ్యవహరించాలి. పది మంది కబ్జాలకు పాల్పడితే పది వేల మందికి నష్టం జరుగుతోంది. ఉమ్మడి వరంగల్ కోర్ అర్బన్ ప్రాంతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాల విషయంలో ఇంచార్జీ మంత్రి గారు మున్సిపల్, నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయ పరిచి సమగ్రమైన ప్రణాళిక తయారు చేయాలి. కొన్ని చోట్ల స్మార్ట్ సిటీ పనులను వదిలేశారు. పనులను వదిలేయడానికి వీలులేదు. మిగిలిపోయిన పనులను పూర్తి చేయడానికి నివేదికలివ్వండి.క్లౌడ్ బరస్ట్ ఇక అయిపోయిందన్న నిర్లక్ష్యం వద్దు. గత ఏడాది కూడా ఇలాంటి వర్షాలొచ్చాయి. వాతావరణంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయి. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాల్సిందే.భారీ వర్షాల వల్ల జరిగిన నష్టం, తీసుకోవలసిన చర్యలపై వారం రోజుల్లోగా కలెక్టర్లు నివేదికలు అందించాలి. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే. నివేదికలను బట్టి వారం రోజుల్లో అన్ని జిల్లాల కలెక్టర్లు నివేదికలు అందించాలి. నివేదికలు అందిన తర్వాత రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి అవసమైన చర్యలు తీసుకుంటాం.వరద సహాయక కార్యక్రమాల కోసం ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. బాధితులను ఆదుకోవడంలో లేదా క్షేత్రస్థాయిలో నివేదికలు రూపొందించడంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుంది. అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ వరదల సమయంలో కొందరు అధికారులు బాగా పనిచేశారని చెబుతూ వారిని ముఖ్యమంత్రి అభినందించారు.

#### ఏం కావాలో కూడా ఆలోచించాలి
వరంగల్?లో మున్సిపల్?, నీటిపారుదల శాఖ సమన్వయం చేసుకోవాలన్నారు. వరంగల్?లో డ్రైనేజ్?, రోడ్లు, అభివృద్ధి విషయం ప్రణాళికలు రచించాలని అధికారులను ఆదేశించారు. వరంగల్? స్మార్ట్?సిటీ నిధులను కొంతమేర ఖర్చు చేసి వదిలేశారన్నారు. స్మార్ట్?సిటీ కింద మిగిలిన పనులపై నివేదిక రూపొందించాలని అన్నారు. ప్రత్యేకంగా బడ్జెట్? ఇచ్చి వరంగల్? మీద దృష్టి పెడతామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏం కావాలో కూడా ఆలోచించాలని సీఎం రేవంత్? రెడ్డి సూచించారు.

## 12 మందిని బలి తీసుకున్న తుపాను
### ఒక్క ఉమ్మడి వరంగల్‌లోనే 8 మంది




**టీ మీడియా , అక్టోబర్ 31 , వరంగల్ :**
రాష్ట్రంలో మొంథా తుపాను పలువురిని బలి తీసుకుంది. భీకర వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 12 మంది ప్రాణాలు కోల్పోగా, నలుగురు గల్లంతయ్యారు. గల్లంతైన వారి కోసం చెరువుల్లో, వాగుల్లో ఇంకా గాలింపు చర్యలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. ఒక్క ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఎనిమిది మంది మృతి చెందగా, ముగ్గురు గల్లంతయ్యారు. మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామానికి చెందిన పులిగుజ్జు సంపత్ (30) బైక్?పై కంబాలపల్లి-మొట్ల తండాకు వెళ్లే దారిలో వాగు దాటుతున్న క్రమంలో నీటిలో పడి మృతి చెందారు. ఇదే జిల్లా గూడూరు మండలం గాజులగట్టు గ్రామంలో కోల రామక్క(80) బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా గోడ కూలి మీద పడడంతో అక్కడికక్కడే ప్రాణాలొదిలాడు.

#### వరదలో కొట్టుకుపోయి విశ్రాంత ఉద్యోగి మృతి
వరంగల్ జిల్లా గీసుకొండ మండలం గట్టుకిందపల్లెకు చెందిన పులి అనిల్ (30) వరంగల్‌లోని శివనగర్‌లో వాగులో పడి మృతి చెందాడు. ఇదే జిల్లా ఎనుమాముల ఎస్సార్‌నగర్‌లో అడప కృష్ణమూర్తి (70) లోతట్టు ప్రాంతంలోని తన ఇంట్లోకి వరద రావడంతో బయటకు రాలేక చనిపోయాడు. భీమదేవరపల్లి మండలంలో కల్వర్టు దాటుతుండగా వరద ఉద్ధృతికి కొట్టుకుపోయిన అప్పని నాగేంద్రం(56) మృతి చెందాడు. హనుమకొండలోని వాజ్‌పేయీ కాలనీలో వరద నీటిలో కొట్టుకుపోయి విశ్రాంత ఉద్యోగి శ్రీనివాస్ (63) ప్రాణాలు కోల్పోయారు.

#### యువతి గల్లంతు
జనగామ జిల్లా చాగల్లులో విద్యుదాఘాతంతో రజిత (35) చనిపోయారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కొండపర్తిలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి ఇంటి గోడ కూలి గద్దల సూరమ్మ(72) అనే మహిళ మృతి చెందారు. భీమదేవరపల్లి మండల కేంద్రానికి చెందిన ఇసంపెల్లి ప్రణయ్ (30), కల్పన (25) దంపతులు బుధవారం రాత్రి బైక్?పై సిద్దిపేట జిల్లా అక్కన్నపేటకు వెళ్తూ మోత్కులపల్లి గ్రామ శివారులో కల్వర్టుపై ప్రవాహంలో కొట్టుకుపోయారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటకు చెందిన బీటెక్ విద్యార్థిని శ్రావ్య (18) శివకుమార్ అనే వ్యక్తితో కలిసి బైక్‌పై బుధవారం రాత్రి స్వగ్రామానికి వస్తుండగా జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలోని శంకర్‌తండాలోని బోల్లా మత్తడి వద్ద నీటిలో కొట్టుకుపోయారు. శివకుమార్ చెట్టును పట్టుకొని బయటపడగా యువతి గల్లంతైంది. గురువారం రాత్రి వరకు శ్రావ్య ఆచూకీ లభించలేదు.

#### నీటిలో కొట్టుకుపోయిన యువకుడు
యాదాద్రి భువనగిరి జిల్లాలో మోత్కూరులోని దత్తప్పగూడెంలో వర్షాలకు దెబ్బతిన్న ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తుండగా కరెంటు షాక్ తగిలి అసిస్టెంట్ లైన్‌మేన్ సురేశ్ (34) చనిపోయారు. ఖమ్మం జిల్లాలోని కామేపల్లి మండలం పాతలింగాల అలుగు సమీపంలో గురువారం చేపల వేటకు వెళ్లిన గోవింద్రాల గ్రామానికి చెందిన యువకుడు బానోతు శ్రీను ప్రమాదవశాత్తు నీటిలో పడి కొట్టుకుపోయాడు. స్థానిక యువకులు పొక్లెయిన్ సాయంతో అందులోని ప్రయాణికులను సురక్షితంగా కాపాడారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన రైతు కర్క ప్రశాంత్ రెడ్డికి చెందిన కోళ్లఫారంలో నీరు నిలిచి రూ.8 లక్షల విలువై చేసే 10,280 కోడి పిల్లలు మృతి చెందాయి. జనగామ జిల్లా నర్మెట్ట మండలం వెల్దండ గ్రామంలో చెరువు మత్తడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి పంతంగి చంద్రమౌళికి చెందిన సుమారు 98 గొర్రెలు మృత్యువాతపడ్డాయి.

#### 16 వేల బాతు పిల్లల మృతి
కరీంనగర్ జిల్లాలోని మానకొండూర్ మండలం శ్రీనివాస్‌నగర్‌లో మానేరు నది ఒడ్డున నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి వంతెన కింద పది మంది వలస జీవులు బాతులు పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం వర్షానికి ఎల్ఎండీ జలాశయం స్పిల్ వే గేట్లు ఎత్తడంతో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగి వారి గుడారాల లోపలికి నీరు చేరింది. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన ధనలక్ష్మి, డేవిడ్ దంపతులకు చెందిన 16 వేల బాతు పిల్లలు మృత్యువాతపడ్డాయి. సుమారు రూ.20 లక్షల మేర నష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనం అదుపుతప్పి యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం గ్రామానికి చెందిన దంపతులు మృతి చెందారు.

#### విద్యుత్ స్తంభం గుంతలో పడి మూడేళ్ల బాలుడి మృతి
మహబూబ్‌నగర్ జిల్లాలోని మిడ్జిల్ మండలం బోయినిపల్లికి చెందిన రామకృష్ణ-లక్ష్మి దంపతులు తమ చిన్న కుమారుడు రిత్విక్‌ను రామకృష్ణ తల్లి వద్ద వదిలి బయటకు వెళ్లారు. ఇంటి ముందు విద్యుత్ స్తంభం ఏర్పాటు కోసం గుంత తీయగా, ఇటీవల కురిసిన వర్షాలకు నీటితో నిండింది. రిత్విక్ గురువారం మధ్యాహ్నం ఆడుకుంటున్న క్రమంలో అందులో పడిపోయాడు. స్థానికులు బయటకు తీసి జడ్చర్ల ప్రభుత్వ హాస్పిటల్?కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

## టీమీడియా కెప్టెన్ టు తెలంగాణ మినిస్టర్
3లో..

# ఆరెస్సెస్‌ను బ్యాన్ చేయాలి

### అనేక సమస్యలు అందుకే : ఖర్గే




**టీ మీడియా , అక్టోబర్ 31, ఢిల్లీ :**
ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఉన్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ ఎస్ ఎస్ పై నిషేధం విధించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. అది తన వ్యక్తిగత అభిప్రాయమని తెలిపారు. దేశంలోని అనేక శాంతిభద్రతల సమస్యలు బీజేపీ- ఆరెస్సెస్ కారణంగానే తలెత్తుతున్నాయని ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియాతో మాట్లాడుతూ పలు వ్యాఖ్యలు చేశారు.

#### శ్యామా ప్రసాద్ ముఖర్జీకి రాసిన లేఖను ప్రస్తావించిన ఖర్గే
అదే సమయంలో గుజరాత్?లో సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారీ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్?ను ఉద్దేశించి చేసిన విమర్శలపై స్పందించారు. 1948లో జాతిపిత మహాత్మా గాంధీ హత్య తర్వాత ఆరెస్సెస్?ను విమర్శిస్తూ పటేల్ చేసిన వ్యాఖ్యలను ఉదహరించారు. పటేల్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి రాసిన లేఖను ప్రస్తావించారు. అందులో మహాత్మా గాంధీ హత్య విషాదానికి దారితీసిన వాతావరణాన్ని ఆరెస్సెస్ సృష్టించిందని అప్పటి హోంమంత్రి వల్లభభాయ్? పటేల్ అన్నారు.

#### పటేల్, ఇందిర గొప్ప నాయకులు
నేడు (అక్టోబర్? 31) పటేల్ జయంతితోపాటు మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి కూడా ఉందని గుర్తు చేశారు. వల్లభభాయ్ పటేల్?తోపాటు ఇందిరా గాంధీ గొప్ప నేతలు అంటూ కొనియాడారు. ఒకరు ఉక్కు మనిషి అయితే, మరికొరు ఉక్కు మహిళ అంటూ వర్ణించారు. ఇద్దరూ దేశానికి గొప్ప కృషి చేశారని తెలిపారు. ఐక్యతను కాపాడుకోవడానికి ప్రయత్నించారని చెప్పుకొచ్చారు.

#### చీలికలు తీసుకురావడానికి ప్రయత్నించారు
భారతదేశ ఐక్యతను రూపొందించినందుకు పటేల్‌ను మాజీ ప్రధాని జవహర్?లాల్? నెహ్రూ ప్రశంసించారని, పటేల్ నెహ్రూను దేశానికి ఆదర్శంగా అభివర్ణించారని తెలిపారు. ఇద్దరి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పారు. కానీ వారి మధ్య చీలికలు తీసుకురావడానికి ప్రయత్నించారని ఆరోపించారు. అయితే బ్రిటిష్ పాలన తర్వాత కశ్మీర్? భారత్?లో ఏకం చేయాలన్న పటేల్? అభిప్రాయంతో నెహ్రూ అంగీకరించలేదని మోదీ వ్యాఖ్యానించాక ఖర్గే ఇలా స్పందించారు.

#### భారత రాజ్యాంగానికి ఆత్మగా నిలిచాయి
మరోవైపు, వల్లభభాయ్ పటేల్?కు నివాళులు అర్పిస్తూ మల్లికార్జున ఖర్గే సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. పటేల్‌ను భారతదేశ ఐక్యత స్థాపకుడని అప్పటి ప్రధాని నెహ్రూ అభివర్ణించేవారని ఖర్గే గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కరాచీ కాంగ్రెస్‌లో ప్రాథమిక హక్కులపై ఆమోదించిన తీర్మానాలు భారత రాజ్యాంగానికి ఆత్మగా నిలిచాయని వివరించారు. సామరస్యం, సోదరభావాన్ని ప్రబోధించే సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆలోచనలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతంలో అంతర్భాగమని వెల్లడించారు.

### సీపీఐ(ఎం) నేత సామినేని రామారావు
# దారుణ హత్య
#### కాంగ్రెస్ గుండాలు చేసింది :పోతినేని సుదర్శన్



**టీ మీడియా , అక్టోబర్ 31 ,ఖమ్మం**
జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. సీపీఐ(ఎం) ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని రామారావును గుర్తుతెలియని దుండగులు అత్యంత పాశవికంగా హత్య చేశారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్తే.. సామినేని రామారావు రోజూ మాదిరిగానే ఉదయం వాకింగ్‌కు వెళ్లారు. ఆ సమయంలో మార్గమధ్యంలో ఆయన్ను అడ్డగించిన దుండగులు, పదునైన ఆయుధంతో గొంతుకోసి హతమార్చారు. రక్తపు మడుగులో పడివున్న ఆయన్ను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

#### కాంగ్రెస్ గుండాలు చేసిన హత్య:పోతినేని సుదర్శన్
విషయం తెలిసిన వెంటానే సంఘటన స్థలానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేరుకున్నారు. కమిషనర్ కు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, డివిజన్ కార్యదర్శి మేడిపల్లి గోపాలరావు వివరాలు తెలియజేశారు.ఈ సంఘటనపై సీపీ స్పందిస్తూ .. సామినేని రామారావు హత్య కేసు విచారణ చేస్తున్నాము. అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి హంతకులను పట్టుకుంటామని తెలిపారు. అనవసర పుకార్లు ప్రచారం చేయవద్దు అని సీపీ అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ..తెల్లవారుజామున కాంగ్రెస్ గుండాలు రామారావుని దారుణగా హత్య చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పాతరపాడు గ్రామపంచాయతీలో ఓడిపోతామని భయంతోనే కాంగ్రెస్ గుండాలు అత్యంత కిరాతకంగా కాపు కాసి హత్య చేశారని ఆయన ఆరోపించారు.

#### -దిగ్భ్రాంతికరం: డిప్యూటీ సీఎం భట్టి
హైదరాబాద్: సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నేత సామినేని రామారావు రాజకీయ హత్యకు గురికావడంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దారుణ ఘటనకు పాల్పడిన దోషులను చట్టపరంగా శిక్షిస్తామని, కలుషిత రాజకీయ హింసకు తావు లేదని ఆయన అన్నారు. అలాగే శాంతిభద్రతలపై ఖమ్మం పోలీస్ అధికారులను హెచ్చరించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, సైబర్ టీం వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆదేశించారు.

# ఆసుపత్రి పనులు శరవేగంగా చేపట్టాలి

- విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా ,అక్టోబర్ 31, పెబ్బేరు:**
మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సుర భి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతనంగా ని ర్మిస్తున్న ముప్పు పడకల ఆసుపత్రి స్థలం తో పాటు నిర్మాణ మ్యాప్ ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశా రు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర వైద్యాధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

**విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి..**
విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం వి ద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం పె బ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలోని తరగతి గదులు, ల్యాబ్ లు సహా ఇతర సదుపాయాలను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని ఆరా తీశారు. బోధన సౌకర్యాలు, విద్యా ర్థుల అభ్యసన సామర్థ్యాల గురించి అధ్యాపకులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకమని ఇప్పు డు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో ఉన్న త స్థాయిల్లో స్థిరపడడానికి అవకాశం ఉం టుందని ఆ దిశగా చదువుకోవాలన్నారు. క ళాశాల ప్రిన్సిపల్ జయచంద్ర, అసిస్టెంట్ బీ సీ సంక్షేమ శాఖ అధికారి ఆంజనేయులు, మునిసిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర అధికారులు కలెక్టర్‌వెంట ఉన్నారు.

# బాల్య వివాహాలు జరగకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**టీ మీడియా అక్టోబర్ 31, మెదక్ జిల్లా ప్రతినిధి:**
శివ్వంపేటలో డబ్ల్యూ డి సి డబ్ల్యూ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు, బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా శివ్వంపేటలో డబ్ల్యూడిసిడబ్ల్యూ (మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ) ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా గ్రామాలు, తండాల్లో ప్రజలకు అవగాహన కల్పించి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు, బాల్య వివాహాలు జరిగితే అంగన్వాడీ, ఆశా, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని హెచ్చరించారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలని తెలిపారు. పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. పిల్లల చేత పనిచేయడం నేరమని తెలిపారు. కిశోర బాలికలకు సంబంధించిన వివరాలు బి ఎల్ ఓల వద్ద ఉండాలన్నారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. అనంతరం డి డబ్ల్యు ఓ హేమ భార్గవి మాట్లాడుతూ గ్రామాలు తండాల్లో బాల్య వివాహాల నిర్మలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా డబ్ల్యూ డి సి డబ్ల్యూ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ కమలాద్రి, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు సంతోష, వసుమతి, ఐకెపి, అంగన్వాడి, ఆశ, పంచాయతీ సెక్రటేరియట్ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# జిన్నింగ్, ప్రెస్సింగ్ యూనిట్లను సందర్శించిన కలెక్టర్



**టీ మీడియా , అక్టోబర్ 31,బెల్లంపల్లి:**
నవంబర్ 1 నుండి జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ సూచించారు. తాండూర్ మండలంలోని మహేశ్వరి కాటన్స్, శ్రీరామ జిన్నింగ్, ప్రెస్సింగ్ యూనిట్ ను స్థానిక తహసీల్దార్ జోష్ణ తో కలిసి సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర అందేలా చూడాలన్నారు. రైతుల వద్ద పత్తి కొనుగోలు సక్రమంగా చేయాలని ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సీసీఐకి పత్తిని విక్రయించేందుకు ప్రారంభించిన కాపాస్ కిసాన్ యాప్ లో ప్రతి రైతు తమ వివరాలు నమోదు చేసుకొని విక్రయాలకు స్లాట్ బుక్కు చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. రైతులకు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని స్పష్టం చేశారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాల్లోనికి అనుమతించకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



**టీ మీడియా , అక్టోబర్ 31,బెల్లంపల్లి:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ఏరియా ఆసుపత్రి నుండి మొదలుకొని కాంట అంబేద్కర్ చౌరస్తా వరకు ఈ పనులను మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. రెండువైపులా కలిపి 100 ఫీట్ల మేర రోడ్డును వెడల్పు చేయనున్నారు. చౌడేశ్వరి, ఏఎంసి, సి ఎస్ ఐ, పాత మున్సిపల్ కార్యాలయం, సింగరేణి స్టోర్, కాంట అంబేద్కర్ చౌరస్తా పెద్ద కాలువ వరకు మొదటి దశలో ఈ రోడ్డు వెడల్పు పనులను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ అధికారులు చేపట్టారు. రోడ్డుకు రెండు వైపులా ఉన్న దుకాణాలను, ఫుట్ పాత్ వ్యాపారులు వేసుకున్న తాత్కాలిక షెడ్లను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. మున్సిపల్ యంత్రాంగం నాలుగు జెసిబి లతో రోడ్డుపై ఉన్న తాత్కాలిక షెడ్లను కూల్చివేశారు. ఏఎంసీ ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను, చెట్లను తొలగించారు. ప్రహరీబెల్లంపల్లిలో రోడ్డు విస్తరణ కోసం మున్సిపల్ యంత్రాంగం చేపడుతున్న పనులను సబ్ కలెక్టర్ మనోజ్ పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనుల వల్ల జీవనోపాధికి ఇబ్బందులు తలెత్తుతాయని వ్యాపారులు మున్సిపల్ అధికారులను వేడుకున్నారు. తమకు జీవనోపాధి కల్పించి ఆదుకోవాలని కోరారు. బెల్లంపల్లి ఏసిపి ఏ .రవికుమార్ నేతృత్వంలో సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు బందోబస్తును దగ్గరుండి పర్యవేక్షించారు.

# ఎకరానికి 40 వేలు చెల్లించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి



**టీ మీడియా , అక్టోబర్ 31,సుల్తానాబాద్:**
మొంథా తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, జిల్లా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పంట నష్టం అంచనా వేయాలని భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో ఐకేపీ సెంటర్ ని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు మీస అర్జున్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి లు శుక్రవారం సందర్శించడం జరిగింది. మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన అకాల వర్షంతో దెబ్బతిన్న పంటపొలాలను, ఐకెపి కొనుగోలు కేంద్రాలను పరిశీలించి,రైతులతో మాట్లాడారు. పంట నష్టపైన రైతులకు ఎకరానికి 40 వేల చొప్పున ప్రభుత్వం పరిహారం చెల్లించాలని,అలాగే కొనుగోలు కేంద్రాలు వర్షంతో తడిచిన వరి ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల పేరుతో కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్ యాదవ్, అమరగాని ప్రదీప్ కుమార్, నాయకులు ఎర్రంశెట్టి మునిందర్, చాతరాజు రమేష్, పెర్క రమేష్, మారం రమేష్, రామకృష్ణ, భూసరపు సంపత్, ఎర్రం సంతోష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శశి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లిలో రక్తదాన శిబిరం

## వెంకటాపురం నుంచి తరలిన రక్త దాతలు




**టీ మీడియా, అక్టోబర్ 31, ముదిగొండ**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా శుక్రవారం ముదిగొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పల్లపాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుడిపుడి బుచ్చి రామయ్య ఆధ్వర్యంలో రక్తదానం చేసేందుకు వెంకటాపురం గ్రామం నుంచి దాతలు అధిక సంఖ్యలో బయలు దేరారు. బయలుదేరిన వారిలో కందుల బాలచందర్, గంట వెంకట్రావు, కందుల శంకరయ్య, కట్ల బుచ్చిబాబు, కట్ల కాంతారావు, కట్ల పుల్లయ్య, గంట కృష్ణ గంట శ్రీను, చిర్ర శ్రీను, షేక్ ఖాసిం, మస్తాన్,కందుల శంకరయ్య దేవేందర్ ద్రాయల శ్రీను నాగుల్ మీరా, బంక నాగరాజు, నాగరాజు నేరసుల సురేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి



**టీ మీడియా అక్టోబర్ 31 పెబ్బేరు:**
శుక్రవారంపెబ్బేరు మండలం లోని శాఖపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ గారి వర్ధంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాలను శాఖపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వారు దేశం కోసం అహర్నిశలు పాటుబడ్డారు అలాగే దేశం కొరకు ఎన్నో త్యాగాలు చేసారని కొనియాడారు. వారి ఆశయాలను మన దేశ యువత తప్పకుండా ఆచారించాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు యువత కు సూచించారు ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పుట్ట తిరుపతయ్య,మాజీ సర్పంచ్ మేకల రవికుమార్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రంజాన్ తలకంటి శ్రీనివాస్ రెడ్డి పుట్ట మద్దయ్య తెలుగు పెద్ద క్రిష్ణయ్య మైనుద్దీన్ గుల్ మహమ్మద్ మంగళి శివ కాశీ యూసుఫ్ హరిజన దేవేంద్రం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టీ మీడియా అక్టోబర్ 31: మెదక్ జిల్లా ప్రతినిధి:**
శుక్రవారం శివంపేట మండల కేంద్రంలోని ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు రైతులు తెచ్చిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎట్టిపరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు నష్ట పోకుండా దళారులను ఆశ్రయించకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులు తెచ్చిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , ఆర్డిఓ మైపాల్ రెడ్డి, ఎమ్మార్వో కమలాద్రి, పిఏసిఎస్ సీఈవో మధు యాదవ్, మెదక్ జిల్లా రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు అక్కమొళ్ల మైసయ్య యాదవ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి పూర్వం వైభవం తీసుకొస్తా

- సీఎంవో కిరణ్ రాజ్ కుమార్ హామీ..



**టీ మీడియా , అక్టోబర్ 31,బెల్లంపల్లి :**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రీజియన్ లో సింగరేణి సీఎంవో కిరణ్ రాజ్ ఆకస్మికంగా పర్యటించారు. అందులో భాగంగా తొలుత బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి నీ తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన ఆయనకు బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసీఎం పాండు రంగచారి, వైద్యులు స్వాగతం పలికారు. డీవైసీఎం ఛాంబర్ లో వైద్య సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల కొరత, వైద్య నైపుణ్యల సేవలపై సీఎంవో కు విన్నవించారు.

**అన్నిరకాల వైద్య సేవలు కృషి..**
బెల్లంపల్లి సింగరేణి ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నానన్నారు. వైద్య సేవలను తెలుసుకునేందుకు ఆస్పత్రిని విజిట్ చేసినట్లు చెప్పారు. సమస్యలేంటి ముందు తెలియాలి కదా అని తెలిపారు. వైద్య నిపుణుల కొరతను దశల వారీ గా తీర్చి, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ మధ్య కాలంలో నూతన వైద్యుల రిక్రూట్మెంట్ జరుగుతోందని తెలిపారు. ఆ పరంగా 32 వైద్యులు కొత్తగా వస్తున్నారని, అందులో నుంచి ఇద్దరు వైద్యులను బెల్లంపల్లి ఆస్పత్రికి కేటాయిస్తారని తెలిపారు. జనరల్ సర్జన్, ఫిజిషియన్ వైద్య నిపుణుల అవసరం బెల్లంపల్లిలో ఉందని చెప్పారు. అప్పటివరకు కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు పర్మినెంట్ వైద్యులు వచ్చే వరకూ డిప్యూటేషన్ పై అవసరమైన వైద్య సదుపాయాలకి కృషి చేస్తానన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వారానికోసారి కన్సల్టింగ్ వైద్య నిపుణులను రప్పిస్తానన్నారు. ఏ రకంగానూ కార్మిక కుటుంబాలకు వైద్య సేవలు లోటు లేకుండా అందించేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో బెల్లంపల్లి సింగరేణి ఆసుపత్రి పై కొంత పట్టింపు తక్కువ ఉండేదని, ఇప్పుడు అలా కాదని స్పష్టం చేశారు. కచ్చితంగా కార్మిక కుటుంబాలకు యజమాన్యం అన్ని విధాలుగా వైద్య సేవలను అందిస్తుందన్నారు. అందుకు సింగరేణి సీఎండీ బలరాం, సింగరేణి డైరెక్టర్లు వైద్య సంక్షేమానికి తగిన చేయూతని అందిస్తున్నారన్నారు. ఆయన వెంట బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసీఎం పాండు రంగచారి, వైద్యులు ఉన్నారు.

# ఇందిరా గాంధీ వర్ధంతి



**టీ మీడియా ,అక్టోబర్ 31 ,పెబ్బేరు :**
శుక్రవారంస్వతంత్ర భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి మరియు ఉక్కుమనిషి భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తాలో మహానేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి నాయకులు మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవలు చేశారని ఇందిరాగాంధీనీ కొనియాడారు మరియు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశంలో ఉన్నటువంటి ఎన్నో సంస్థానాలను దేశంలో కలిపిన మహోన్నత వ్యక్తి అని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని రజాకార్ల చర నుండి విముక్తి కలిగించడంలో తన పాత్ర ఎలలేనిదని ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి

- జయంతి వేడుకల్లో యువకులు




**టీ మీడియా, అక్టోబర్ 31, టేక్మాల్ :**
శుక్రవారంభారత దేశ ఐక్యతకు పాటు పడిన మహానేత సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో యువకులు సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా 565కి పైగా సంస్థానాలను భారత మహాసమాఖ్యలో విలీనం చేసి, నిజాం మెడలు వంచి హైదరాబాద్ విముక్తికి కృషి చేసిన ఉక్కు మనిషి, భారత తొలి ఉప ప్రధాని, భారతరత్న సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బాల్ రాజ్, లక్ష్మీనారాయణ, శ్యామయ్య, మదన్ రెడ్డి, పులి సుభాష్, సంతోష్, ప్రవీణ్, లక్ష్మణ్, మల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

## ముదిగొండ యువకుల సేవా స్ఫూర్తి ఆదర్శం



**టీ మీడియా, అక్టోబర్ 31, ముదిగొండ**
పోలీస్ అమరవీరుల వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నేలకొండపల్లి మార్కెట్ యార్డులో ఘనంగా జరిగింది. ప్రజల ప్రాణాలను కాపాడుతూ విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరుల త్యాగాలకు నివాళిగా ఈ రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిగొండ మండలం నుండి ఎన్‌హెచ్‌ఆర్‌సీ తరపున 50 మంది యువకులు ఉత్సాహంగా రక్తదానం చేశారు. రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న యువకులు మానవత్వం, సేవా భావం ప్రతిబింబిస్తూ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మురళి, ఎస్సై హరిత, ఏఎస్ఐ అబ్దుల్ కలీక్, కానిస్టేబుల్స్‌తో పాటు స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ మాట్లాడుతూ... “రక్తదానం చేయడం అనేది చిన్న పని కాదు. అది మరొకరి జీవితాన్ని నిలబెట్టే పవిత్రమైన కర్తవ్యం. యువత అందరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి. అమరవీరుల త్యాగాలకు మనం ఇస్తున్న నిజమైన గౌరవం ఇదే,” అని అన్నారు. రక్తదానం చేసిన యువకుల్లో చాలా మంది మొదటిసారిగా పాల్గొనడం గమనార్హం. వారు రక్తదానం అనంతరం ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, “మనం ఇచ్చిన రక్తం ఒక ప్రాణానికి బలం ఇస్తే దానికంటే గొప్ప సేవా కార్యం లేదు” అని అన్నారు. స్థానిక ప్రజలు, అధికారులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ యువతను ప్రశంసలతో ముంచెత్తారు.

# డ్వాక్రా, మెప్మా సభ్యులకు గుడ్‌న్యూస్

- పారిశ్రామికవేత్తలుగా మారే అవకాశం

**టీ మీడియా , అక్టోబర్ 31 , అమరావతి :**



కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత పెంపు దిశగా వినూత్న కార్యక్రమాల అమలుకు రంగం సిద్ధం చేసింది. రాష్ట్రంలో డ్వాక్రా, మెప్మాలో సభ్యులుగా ఉన్న లక్ష మందిని మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. అందుకు అనుగుణంగా ఉమ్మడి జిల్లాల్లో మెప్మా అధికారులు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయుక్తమయ్యే 8 రకాల సేవల్ని మెప్మా అందుబాటులోకి తెచ్చింది.

**మహిళలు పారిశ్రామికవేత్తలయ్యే అవకాశం**

ప్రజ్ఞ వర్చువల్ ట్రైనింగ్ అకాడమీ ద్వారా డిజిటల్, ఆర్థిక అక్షరాస్యత తదితర అంశాలపై 12 రకాల ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నారు. సంఘ సభ్యులకు స్వయం ఉపాధి అవకాశాలున్నప్పటికీ 12 రకాల కోర్సులను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చారు. శిక్షణ అనంతరం బ్యాంకు రుణాలను వారికి మంజూరు చేస్తారు. వీటితో వచ్చిన ఆదాయంతో యూనిట్లు స్థాపించి పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడవచ్చు.

**లైవ్ లీహుడ్ పేరుతో ప్రమోషన్స్**

లైవ్‌లీహుడ్ ప్రమోషన్స్ పేరుతో పుస్తకాన్ని ప్రచురించి పట్టణాల్లోని మహిళా సంఘాల సభ్యులు చేసుకోదలచిన వ్యాపారాలు, వివిధ వ్యాపార ఆలోచనలను ఈ పుస్తకంలో పొందుపరుస్తారు. సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పంలో అలీప్ సంస్థకు 13.70 ఎకరాలను కేటాయించారు. ఓ ఎంఎస్ఎంఈ పార్కును అభివృద్ధి చేసి మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా అన్ని విధాలా తగిన తర్ఫీదును ఇవ్వనున్నారు.

**సభ్యుల్ని ప్రోత్సహించడమే పుస్తక లక్ష్యం**

సంఘాల సభ్యులలో అత్యున్నత వ్యాపారాలను నిర్వహిస్తున్న సభ్యుల విజయగాథలను ప్రచురించి వాటిని మిగతా సభ్యులకు చేర్చడం ద్వారా వారిని ప్రోత్సహించడం ఈ పుస్తకం ప్రధాన లక్ష్యం. మెప్మా సభ్యుల ఉత్పత్తులన్నింటినీ ఈ-కామర్స్ ప్లాట్‌ఫాంలో ఏకరీతిగా బ్రాండింగ్, ప్యాకింగ్ విధివిధానాలను రూపొందించారు. వాటిని మార్కెట్‌లోకి తీసుకెళ్లి గుర్తింపును సాధించనున్నారు.

**మన మిత్ర వాట్సప్ సేవలు**

మెప్మాలో ఇక సంఘ సభ్యుల వివరాలను వాట్సప్ ద్వారా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకు రానున్నాయి. వారి పొదుపు, అప్పు, ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్, వివరాలు, సంఘాల ఆడిట్ నివేదిక, సంఘ నిర్వహణకు సిబ్బంది.. వివరాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన 'మన మిత్ర వాట్సప్' ద్వారా పొందవచ్చు.

**లీపు పుస్తకంలో నమోదు**

తిరుపతిలో 15,000 సంఘ సభ్యుల యూనిట్లు విజయవంతంగా నడుస్తున్నట్లు గుర్తించారు. ఆడిట్ నివేదికల్ని లీప్ పుస్తకంలో నమోదు చేయడం ద్వారా జీవనోపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకున్న మహిళల వివరాలు లెక్క తేలుస్తున్నారు. సంఘాల సభ్యులు ఈ అవకాశం అందిపుచ్చుకోవాలని తిరుపతి జిల్లా మెప్మా పీడీ ఎఫ్రాయిమ్ ఈ సందర్భంగా తెలిపారు.

# అసైన్డ్ భూముల్లో నిర్మించిన ఇండ్ల కూల్చివేత

**టీ మీడియా , అక్టోబర్ 31,మంథని :**



మాకు రాజకీయ నాయకుల, అధికారుల అండదండలు ఉన్నాయని, ఇష్టం వచ్చినట్టు ప్రభుత్వ, అసైన్మెంట్ భూములలో గతంలో ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇప్పుడు మంథని మున్సిపల్ అధికారులు చెక్ పెడుతున్నారు. అక్రమంగా మంథని పట్టణంలో గతంలో ఇష్టం వచ్చినట్టు ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇప్పుడు చెక్ పడుతుంది. మంథని మున్సిపల్ లో కబ్జాలకు గురైన ప్రభుత్వ స్థలాలు మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. శుక్రవారం ఉదయం రంగంలోకి దిగిన మంథని మున్సిపల్ అధికారులు గంగపురి 4వ వార్డు మాజీ కౌన్సిలర్ కుర్ర లింగయ్య మంథని బొక్కల వాగు సమీపాన నిర్మించిన ఇంటి నిర్మాణాన్ని జేసీబీ యంత్రాలతో కూల్చివేశారు. లింగయ్య కుటుంబ సభ్యులు అడ్డుకోవటంతో కాసేపు అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మంథని పోలీస్ పహారా మధ్య, మున్సిపల్ సిబ్బంది అక్రమంగా నిర్మిస్తున్న ఇంటిని కూల్చివేశారు. దీంతో మంథని పట్టణంలో గతంలో అక్రమంగా ఇండ్లు నిర్మించిన వారి గుండె ల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**టీ మీడియా , అక్టోబర్ 31,సుల్తానాబాద్:**




సుల్తానాబాద్ మున్సిపల్ కార్యలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, పటేల్ విగ్రహానికి కమిషనర్ రమేష్ పూలమాల లు వేసి నివాళులర్పించారు , ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు అన్ని ,భారత దేశపు మెదటి ప్రదానమంత్రి , హెూంమంత్రి గా పని చేశారని, ఆయనను భారతదేశపు ఉక్కు మనిషి గా పిలుస్తారు అని తెలిపారు. ఆయన స్వాతంత్ర్యము అనంతరం అనేక సంస్థాలను భారతయూనియన్ లో ఏకం చేయడంలొ కీలక పాత్రపోషించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ మెనేజర్ ఆలి మోద్దిన్ , మున్సిపాల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీమిండియా కెప్టెన్ టు తెలంగాణ మినిస్టర్

## మంత్రిగా ప్రమాణ స్వీకారం

**టీ మీడియా , అక్టోబర్ 31 , హైదరాబాద్ బ్యూరో :**




తెలంగాణ రాష్ట్ర మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు హాజరయ్యారు.

**ఇదీ అజారుద్దీన్ నేపథ్యం**

హైదరాబాద్ నగరంలో 1963 ఫిబ్రవరి 8న అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. నిజాం కళాశాలలో బీకాం చదవారు. తన మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ రంగం వైపు అడుగులు వేశారు. 1984లో అజారుద్దీన్? అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. క్రికెటర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అప్పట్లో తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు.

**క్రికెట్? కెప్టెన్? టు మినిస్టర్?**

1989లో భారత క్రికెట్ టీమ్ కెప్టెన్‌గా అజారుద్దీన్ భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ అనంతరం రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19వ తేదీన కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే ఏడాది యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు. తాజాగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిగా అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎంకు కృతజ్ఞతలు. నా గురించి కిషన్‌రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదు. బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు సరైనవి కావు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుస్తుంది. ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదు. నాపై వచ్చినవన్నీ ఆరోపణలు మాత్రమే. నాపై వచ్చిన ఆరోపణలు, కేసులు రుజువు కాలేదు .అజారుద్దీన్, మంత్రి

**1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో జననం**

అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్య
నిజాం కాలేజీలో బీకాం చదివిన అజారుద్దీన్
మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు
1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగ ప్రవేశం
తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో అజారుద్దీన్ సంచలనం
పదహారేళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డే మ్యాచ్‌లు ఆడిన అజారుద్దీన్

1989లో టీం ఇండియా కెప్టెన్‌గా బాధ్యతలు
రాజకీయాల్లోనూ కీలకపదవులు చేపట్టిన అజారుద్దీన్
2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్ పార్టీలో చేరిన అజారుద్దీన్
2009లో యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపు
2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం

ముస్లిం మైనార్టీ వర్గానికి అవకాశం ఇవ్వాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ముస్లిం మైనార్టీ వర్గానికి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ నాయకత్వం భావించింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన ఒక్కరూ విజయం సాధించకపోవడంతో ఆ సామాజిక వర్గానికి పదవి ఇచ్చే అవకాశం లేకుండా పోయింది. ఈ మేరకు అజారుద్దీన్‌తో పాటు తెలంగాణ జనసమితి అధ్యక్షుడు(టీజేఎస్?) కోదండరామ్‌ను గవర్నరు కోటా కింద ఎమ్మెల్సీగా ఎంపిక చేయాలని నిర్ణయించారు. అందుకు సంబంధించి గవర్నర్‌కు ప్రతిపాదనలు పంపారు.

**మంత్రివర్గంలోకి అజారుద్దీన్**

గవర్నర్ కోటా కింద అజారుద్దీన్ ఎంపిక విషయంలో ఏదైనా సాంకేతికపరమైన ఇబ్బంది తలెత్తితే వచ్చే ఏడాదిలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీల్లో ఇతర కోటా కింద ఎంపిక చేసేందుకు అవకాశం ఉందని అంచనా వేసిన ఆల్?ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆ నిర్ణయం తీసుకుంది. మైనారిటీ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వడం ద్వారా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కలిసి వస్తుందని అధిష్ఠానం భావిస్తోంది.

## రన్ ఫర్ యూనిటీ టు కే రన్

**టీ మీడియా ,అక్టోబర్ 31, ఆత్మకూరు :**




అమరవీరుల సంస్మరణ లో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా భారతదేశంలో అందరూ జాతీయ ఐక్యతను చాటాలని, దేశ ప్రజల ఐక్యతకు మనం ప్రత్యేకగా నిలవాలని ఈ కార్యక్రమం దేశమంటా జరుగుతుంది. గాంధీ చౌక్ నుండి మూలమల్ల వరకు ఈ కార్యక్రమం జరిగింది. వివిధ కులాలు మతాలవారు అందరూ కలిసి ఐక్యంగా ఉండాలనిగా ఉండాలని, ఆపదలో ఉన్న వారిని సాయం చేసి ఆదుకోవాలని ఆత్మకూరు సిఐ శివకుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్సై నరేందర్ తోపాటు వివిధ పార్టీల నాయకులు విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ

- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన సీఐ రేణుక రెడ్డి

**టీ మీడియా అక్టోబర్ 31,మెదక్ జిల్లా ప్రతినిధి:**




పెద్ద శంకరంపేట పట్టణంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శంకరంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి.. పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ ర్యాలీ ప్రారంభించారు స్థానిక గాంధీ చౌరస్తా నుంచి పురవీధుల గుండ్రంగా ఆర్టీసీ బస్టాండ్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగింది ఈ సందర్భంగా అల్లాదుర్ సీఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ ఐక్యత స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు అనంతరం పేట పోలీస్ స్టేషన్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు సీఐ రేణుక రెడ్డి ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి స్థానిక యువకులు పోలీస్ సిబ్బందితో పలుకూరు రక్త దాతలు తదితరులు పాల్గొన్నారు.

## కురుమూర్తి రాయుని దర్శించుకున్న మల్లన్న

**టీ మీడియా ,అక్టోబర్ 31, చిన్న చింతకుంట:**



మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో ఏడు కొండలపై వెలసిన కురుమూర్తి రాయుడని దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. కురుమూర్తి స్వామి ఆశీస్సులు తీసుకున్న మల్లన్న తెలంగాణ ప్రాంత ప్రజలందరూ సల్లంగా ఉండేలా ఆశీర్వదించాలని ఆయన కోరారు. మల్లన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని, ఫేక్ ఉద్యమాలు చేస్తున్నారని, బీసీలకు భవిష్యత్తులో పదవులు వస్తాయో రావో తెలియవని, ఈ విషయాలను బీసీ సమాజం గమనిస్తుందని, ఇంకా రెండు మంత్రి పదవులు అయినా బీసీలకు ఇవ్వాలని, నామినేటెడ్ పోస్టుల్లో ఎక్కువ భాగం బీసీలకు కేటాయించాలని ఆయన అన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

**టీ మీడియా ,అక్టోబర్ 31 ,ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం జూరాల మరియు గుంటిపల్లి మార్కెటింగ్ సెంటర్స్ ప్రారంభం చేశారు. వానాకాలం ఖరీఫ్ సీజన్ 2025-2026. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ ఎండి రహమతుల్లా ఎంపీడీఓ డీపీఎం ప్రభాకర్ , ఆత్మకూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరమేష్ , ఆత్మకూర్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు శ్రీను , ఏపీఎం పారిజాత, సీసీస్ సంగీత, ఆంజనేయులు, ఏ ఈ ఓ , పీ ఎస్ లుఏం ఎస్ ఓబీ ప్రశాంతి, ప్రమీల, గ్రామ సంగం అధ్యక్షులు, విఏఓఎస్ రమేష్, కురుమూర్తి , పాల్గొన్నారు.



## కారేపల్లిలో ఘనంగా ఇందిర గాంధీ వర్ధంతి

**టీ మీడియా, అక్టోబర్ 31,సింగరేణి(కారేపల్లి):**

మాజీ దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని శుక్రవారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఇందిరాగాంధీ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల మాట్లాడుతూ దేశ సమైఖ్యత కోసం ఇందిరాగాంధీ ప్రాణాలర్పించారన్నారు. దేశ రక్షణ, అభివృద్ధికోసం దృఢమైన నిర్ణయాలు తీసుకోని ఉక్కు మహిళగా పేరుగాంచారన్నారు. గరీబ్ హటావో, బ్యాంకుల జాతీయం, 20 సూత్రాలంటి విప్లవాత్మక చర్యలు చేపట్టి దేశాభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో అత్మకమిటి డైరక్టర్ రాజ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు దారావత్ భద్రునాయక్, పొలగాని శ్రీనివాస్, ఎండీ.హనీఫ్, వాంకుడోత్ గోపాల్, ఆదెర్ల రాములు, షఫీ, మసీద్‌పాషా, అజ్మీర నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కుమనిషి జయంతి సందర్భంగా
# టూకే రన్ ఫర్ యూనిటీ

**టీ మీడియా, అక్టోబర్ 31, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం రాష్ట్రీయ ఎక్తా దివాస్ అను సందేశంతో రన్ ఫర్ యూనిటీ అనే నినాదం తో 2కె రన్ లో పాల్గొనాలని ఆర్కేపి పోలీసులు పిలుపునివ్వగా పట్టణ ప్రజలందరు అధికసంఖ్యలో పాల్గొన్నారు.స్థానిక ఠాగూర్ స్టేడియం నుండి మొదలై సూపర్ బజార్ మీదుగా కోదండ రామాలయం వద్ద గల ఆంజనేయుడి విగ్రహం వరకు కొనసాగింది,ఈ 2కె రన్ లో పాల్గొన్నా ప్రతిఒక్కరు దారి పొడవునా రన్ ఫర్ యూనిటీ అను నినాదం చేస్తూ ఎంతో ఉత్సహంగా,ఉల్లాసంగా పెరుగెత్తారు.ఈ సందర్భంగా పట్టణ ఎస్సై రాజశేఖర్,పుర కమిషనర్ రాజు,పట్టణంలోని నాయకులు మాట్లాడుతూ పట్టణ ప్రజలు,అన్ని రంగాల ప్రముఖులు, వివిధ శాఖల ఉద్యోగస్తులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయ మిత్రులు,యువతి,యువకులు ముఖ్యంగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు పోలీస్ డిపార్ట్మెంట్ తరపున అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు ఎస్సై రాజశేఖర్ తెలియజేశారు.భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు,భారతదేశంలో 500 లకు పైగా సంస్థానాలను విలీనం చేయడంలో కీలక పాత్ర పోషి%శీ%చి భారతదేశ ఉక్కు మనిషి గా ప్రఖ్యాతిగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు.అనంతరం పట్టణ ఎస్సై రాజశేఖర్,కమీషనర్ రాజు కలిసి బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థినులు గతంలో జరిగిన క్రీడాపోటీలలో,పరుగుపందెంలో ప్రతిభ కనబరిచిన వారిని,పిఈటి మేడంని,పట్టణ సీనియర్ అథ్లెట్స్ క్రీడాకారులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఆర్కేపి పోలీస్ సిబ్బంది,పట్టణ ప్రజలు,నాయకులు,వివిధ శాఖల ఉద్యోగస్తులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.




## వేగంగా జాతీయ రహదారి మరమత్తు పనులు

**టీ మీడియా ,అక్టోబర్ 31,అచ్చంపేట:**



తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు హైదరాబాద్-శ్రీశైలంమార్గంలోని డిండి సమీపంలోని 765 జాతీయ రహదారి భారీగా కోతకు గురైన విషయం తెలిసిందే. దీంతో హైదరాబాద్ నుంచి అచ్చంపేట, శ్రీశైలం వెళ్లే వాహనాలను కొండారెడ్డిపల్లి, ఉప్పునుంతల, హాజీపూర్ మీదుగా దారి మళ్లిస్తున్నారు. వాహనాల ప్రతిని దృష్టిలో ఉంచుకొని జాతీయ రహదారి నిర్వాహకులు కోతకు గురైన రహదారికి మరమ్మతు పనులను ప్రారంభించారు. నీటి ఉధృత్తో కొట్టుకుపోయిన రోడ్డుపై మొరం, కంకరతో ఆ మార్గాన్ని పునర్దించే పనులను చేపట్టారు. పనులు దాదాపుగా పూర్తికా వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. అతి త్వరలోనే వాహనాల రాకపోకలకు అనుమతించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- జడ్చర్ల సిఐ కమలాకర్

**టీ మీడియా ,అక్టోబర్ 31జడ్చర్ల :**



రోజువారి దినచర్య లో భాగంగా వ్యాయామంకూడా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జడ్చర్ల సిఐ కమలాకర్‌అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని నేతాజీ కూడలి నుంచి సిగ్నల్ గడ్డ మీదుగా జడ్చర్ల పోలీస్ స్టేషన్ వరకు 2కె రన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మనందరం అనేక మానసిక ఒత్తిళు ,, పని భారం, ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని, అందుకే ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టిని సారించాల్సిన అవసరముందన్నారు. అనారోగ్యం బారిన పడి చింతించడం కంటే, ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం, సైకిలింగ్ వంటి వ్యాపకాలు అలవర్చుకుని నిశ్చింతంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, కౌన్సిలర్లు సుంకసారి రమేష్, ఉమా శంకర్ గౌడ్, క్లబ్ ఎం సి మెంబర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బాద్మీ ధ్రువ, బిజెపి మహిళా నేత సాహితీ రెడ్డి, ఎస్సైలు మల్లేష్, ఖాదర్, జయప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మీనాజుద్దీన్, వంశీ చారి, గుండు వెంకటయ్య, బికెఆర్, కరాటే శ్రీను, ఇమ్ము, కింగ్ కాజా, రామ్ రెడ్డి, మోయిన్, శ్రీనివాస్, మహేష్, రాము, కృష్ణయ్య, స్థానిక యువత పాల్గొన్నారు.

## టవర్ ఎక్కిన యువకుడు

**టీ మీడియా , అక్టోబర్ 31,బెజ్జూర్:**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాబెజ్జూరు మండలంలోని సులుగుపల్లి గ్రామానికి చెందిన అమ్మాయి, మద్దిగూడ గ్రామానికి చెందిన అబ్బాయి గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. అమ్మాయి తల్లిదండ్రులు వీరి పెండ్లిను ఒప్పుకోకపోవడంతో ఈ రోజు సులుగుపల్లి గ్రామం లో అబ్బాయి టవర్ ఎక్కాడు. విచిత్రం ప్రేమ ఇలా కూడ ఉంటుందా అని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామంలోని ప్రజలందరూ అక్కడికి చేరుకొని పెళ్లి జరిపిస్తామని తెలపడంతో ఆ యువకుడు టవర్ దిగినట్లు పలువురు తెలుపుతున్నారు. ఇట్టి విషయమై పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నట్లు తెలిపారు. ఏదేమైనా ఆ ఇద్దరి జంటను కలపాలని గ్రామ ఏదేమైనా ఆ ఇద్దరి జంటను కలపాలని ప్రజలు తెలుపుతున్నారు.

## రైతుకు పరిహారం అందించాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి


**టీ మీడియా ,అక్టోబర్ 31, గోపాలపేట :**



అకాల వర్షానికి వరి పంటలు దెబ్బతినివరి పంటలు నేల వరిగాయి, పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం గోపాలపేట మండలంలోని వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ. బిజెపి ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకం కింద వ్యవసాయ పంటల్లో నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు 15000 రూపాయలను ఇవ్వడానికి అమలు చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. సన్నా చిన్న కారు రైతులు పంటల్లో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తూ కనీసం ఒక ఎకరాకు పదివేల రూపాయలు అన్న ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు రేవల్లి మండల ఇన్చార్జి గంధం ప్రవీణ్ కుమార్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాలిదాసు సురేష్ గౌడ్ మండల కోశాధికారి అనురాగం మండల మాజీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి మండల కార్యవర్గ సభ్యులు ధర్మేందర్ మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో-ఆర్టీసీ బస్సు ఢీ: ఆటో డ్రైవర్ పరిస్థితి విషమం

**టీ మీడియా ,అక్టోబర్ 31నాగర్ కర్నూల్:**




ఆటో ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం వట్టెం గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుండి వనపర్తి వెళ్లే క్రమంలో నాగర్ కర్నూల్ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన మహేష్ అనే ఆటో డ్రైవర్ బిజినపల్లి నుండి వట్టెం వైపు వెళ్తున్న క్రమంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఆటో డ్రైవర్ మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ ఆటో డ్రైవర్ను స్థానికులు వెంటనే 108 సాయంతో జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించగా ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.